# చెట్టుకు ఉరివేసుకొని గుర్తు తెలియని మహిళ మృతి

### అటవీ ప్రాంతంలో గుర్తించిన పోలీసులు
### ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వాలన్న పోలీసులు

చిన్నమండెం మేజర్ న్యూస్. చిన్నమండ మండలం లోని కేసాపురం గ్రామం అటవీ ప్రాంతంలో చెట్టుకు వేలాడుతున్న శవాన్ని శవాన్ని కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు. అడవి ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ 20 సం వత్సరాలు వయసుగల చెట్టుకు వేలాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. అటవీ ప్రాంతంలో మేకలు గొర్రెలు, కాపర్ల ద్వారా సమాచారం రావడంతో చిన్న మండెం పోలీసులు అక్కడికి చేరుకొని వేలాడుతున్న శవాన్ని జరిగినట్లు తెలిపారు. ఈ మహిళ వివరాలు తెలివని ఆమె ఆకుపచ్చ చీర ఎర్ర అంచు గల చీర ఉన్నట్లు వారు తెలిపారు. ఎవ్వరికైనా ఈ మహిళ సమాచారం తెలిస్తే చిన్నమండెం పోలీసులకు తెలపాలని, ఈ శవం వివరాలు పోలీసులు కనుగొని సమాచారం తెలుపుతామని పోలీసులు తెలిపారు.




17
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
18 శనివారం, మే 2024 పేజీలు: 08




# కడప గడపలో ఎగిరే జెండా ఎవరిది...!



- కడప అసెంబ్లీలో హోరాహోరి
- పోలింగ్లో సత్తా చాటిన వైసిపి, టిడిపి
- గెలుపుపై ఇరుపక్షాల ధీమా
- స్వల్ప మెజారిటీయే అంటున్న విశ్లేషకులు
- గెలుపోటములపై భారీగా బెట్టింగులు

కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : వైయస్సార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న కడప గడపలో ఈసారి ఎగిరే జెండా యేదా అని కడప ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలకు కూడా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా కడపలో మైనార్టీల హవా కొన సాగుతుంది. ఎమ్మెల్యేలుగా కూడా మైనార్టీ వర్గానికి చెందిన వారే ప్రాతి నిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం కూడా అంజద్ భాష ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎం గా కొనసాగుతున్నారు. మరి మైనారిటీల ముద్ర అంత బలంగా ఉన్న కడప గడప లో ఈసారి టిడిపి నుండి పోలీట్ బ్యూరో సభ్యులు, టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి సతీమణి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి బరిలోకి దిగడంతో ఒక్కసారిగా కడపలో పోరు ఆసక్తికరంగా మారింది. పోలింగ్ కొద్దిరోజుల ముందు వరకు కడపలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని అందరూ అనుకున్న పోలింగ్ ముగిసిన తర్వాత మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయి కడప సీటు హోరాహోరీలోకి వచ్చింది. ఎవరు గెలిచినా అతి తక్కువ మెజార్టీతో బయటపడతారని కడప ప్రజలతోపాటు విశ్లేషకులు కూడా తెలియజేస్తున్నారు. జగన్ చరిష్మా, మైనార్టీల మద్దతు అంజద్‌భాషాకి అనుకూలం కాగా, అనేక సంవత్సరాలుగా శ్రీనివాసులు రెడ్డికి కడపతో అనుబంధం ఉండడం, ఇక్కడే రాజకీయాలు కొనసాగిస్తుండడం, మైనార్టీలు వైసిపికి మద్దతిస్తే, మెజార్టీ హిందువులు టిడిపి వైపు వెళ్లడంతో మారింది. కడప టిడిపి అభ్యర్థిగా మాధవి రెడ్డిని ప్రకటించినప్పటి నుండి ఆమె ప్రజల్లోకి వెళ్లిన తీరు, వైసిపి టిడిపి నాయకుల మధ్య జరిగిన గొడవలు, పోలింగు ముందు రోజు జరిగిన సంఘటన ఆధారంగా ఇక్కడ పోరు మాత్రం ఎవ్వరు ఊహించిన విధంగా ఉత్కంఠ భరితంగా ఉండే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే వైసిపి కి పని చేయాల్సిన కొందరు ఆఖరి నిమిషంలో అంజద్ భాషకు మొండి చేయి చూపి టిడిపికి అనుకూలంగా పనిచేశారని 4లో

# జమ్మలమడుగులో కొనసాగుతున్న 144 సెక్షన్

### -నిరంతరం పోలీసుల పర్యవేక్షణ -డీఎస్పీ యశ్వంత్


జమ్మలమడుగు,మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో, మండలం, నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఉండే నాయకులు అక్కడ గప్ చుప్ అన్న చందంగా పరిస్థితి కొనసాగుతోంది. ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నెలకొన్న గొడవ వల్ల మే 14 వ తేదీ నుంచి జమ్మలమడుగు నియోజక వర్గంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు జమ్మలమడుగు డిఎస్పి యశ్వంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వచ్చేంతవరకు ఏ నాయకుడు, ఏ కార్యకర్త, ఏ సమయంలో ఎలా స్పందిస్తారో, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకూడదని జిల్లా ఎస్పీ, డీజీపీ ఆదేశాలతో నియోజకవర్గ పరిధిలో దాదాపు 500 మందికి పైగా పోలీసులు, ప్రత్యేక బలగాలతో డేగ కన్నుతో పర్యవేక్షిస్తున్నట్లు జమ్మలమడుగు డిఎస్పి యశ్వంత్ తెలిపారు. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడేంత వరకు ఇదే విధంగా జమ్మలమడుగు నియోజక వర్గంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు, నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా ఇతరులను రెచ్చగొట్టే విధంగా, గొడవలకు పాల్పడే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. అలా ఎవరన్నా గొడవలకు, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారు ఎవరైనా సరే వారిపై నాన్ బేయిలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షిస్తామని డిఎస్పీ తెలిపారు. ఈ మేరకు జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి హైదరాబాదులో ఉన్నట్లు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి దేవగుడి గ్రామంలోనే ఉన్నట్లు డీఎస్పీ యశ్వంత్ తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున జమ్మలమడుగులో భద్రత చర్యలు చేపడుతున్నారు.



# ఆ గట్టునుంటావా.. ఈ గట్టునుంటావా...

### కాయ్ రాజా కాయ్ - జోరుగా బెట్టింగులు
### గెలుపు పై మెజార్టీ పైనే కోట్లల్లో చేతులు మార్పు
### అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తంతు,,

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. జూన్ 4న ఫలితాలు రాబోతున్నాయి. మరి ఈ ఫలితాలు ఎవరికీ అనుకూలంగా వస్తాయో, ఎవరికి వ్యతిరేకంగా వస్తాయో తెలియదు కానీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మాత్రం ఎవరికీ అంతు పట్టడం లేదు. ఇదే పరిస్థితి బెట్టింగ్ బాబులు చక్కగా వినియోగించుకుంటూ కోట్లల్లో చేతులు మారుస్తున్నారు. ఆ గట్టునుంటావా లేక ఈ గట్టునుంటావా అంటూ రంగస్థలం సినిమా పాట ట్రైపులో అక్కడ చూసిన కాయ్ రాజా కాయ్ అంటూ జోరుగా పందాలు కాస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి గెలుపోటముల పై బెట్టింగులు పెడుతూ, మెజార్టీలు, రాష్ట్రంలో అధికారం ఎవరికి రాబోతుంది, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, చంద్రబాబు ల బెట్టింగ్లు కాస్తూ ముందుకు వెళ్తున్నారు. అలాగే అన్నమయ్య జిల్లాలో రైల్వే కోడూరు, రాజంపేట, రాయచోటి, మదనపల్లి, పీలేరు నియోజకవర్గాల గెలుపోటములపై భారీగా బెట్టింగులు కొనసాగుతున్నాయి. అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ 4లో



# ఉత్సవ విగ్రహాలు వితరణ



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని బూడిగుంట పల్లి హరిజనవాడకు మాజీ సర్పంచి మాజీ ఎంపీటీసీ బత్తిన గంగ యాదవ్ శుక్రవారం సీతారామ లక్ష్మణ హనుమ విగ్రహాలను దళితవాడకు వితరణ అందజేసినట్లు తెలిపారు ఎంతోకాలంగా ఈ గ్రామం నందు విగ్రహాలను ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్న నేపథ్యంలో ఎట్టకేలకు శుక్రవారం నాలుగు విగ్రహాలను దళితవాడకు అందజేయడంతో దళితులు హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బత్తిన గంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీలకు కనీస వేతనం పెంచాలి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓవనపల్లి గ్రామపంచాయతీ శింగ్గిరి వారి పల్లె గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండు గోల మణి పాల్గొన్నారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద కూలీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇచ్చినట్లు, ఇప్పుడు ఉన్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలి 600 రూపాయలు వరకు పెంచాలని, అదేవిధంగా ఎండాకాలం లో కూలీలకు వడదెబ్బ తగలకుండా షెల్డర్లు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయాలని, చిన్నపిల్లలను చూసుకోవడానికి ఆయాలను ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పెట్టాలని, ఐదు కిలోమీటర్లు పైబడి పని చేసే చోటుకి ట్రావెల్స్ డబ్బులు ఇవ్వాలని, ఉపాధి కూలీలు పనిచేసే టైం లో హఠాత్తుగా ఎవరన్నా మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఇచ్చి అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని, వేసవికాలం అలివేన్స్ ఏర్పాటు చేసి సంవత్సరములో 300 పని దినాలు కల్పించి, కుటుంబంలో ఎంతమంది ఉన్నా ప్రతి ఒకరికి జాబ్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి పనిముట్లు ఇచ్చి, పనిముట్లు సాన పట్టే అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు, మే 16వ తేదీ నుండి జూన్ 16వ తేదీ వరకు రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఉపాధ కూలీల పనులను పరిశీలించి ఒక నివేదిక రాష్ట్రానికి పంపిస్తున్నామని అదేవిధంగా ఉపాధి కూలీల కమిటీలు ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు సభ్యత్వాలు చేర్పిస్తున్నామని ఆయన అన్నారు. ఉపాధి కూలీల సమస్యల పై ఆయా మండలాలలో పెద్ద సంఖ్యలో స్థానిక ఎంపీడీవో , కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓవనపల్లి ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కనపర్తి రాజేంద్ర, ప్రవళిక, లక్ష్మీదేవి, కిట్టయ్యతోపాటు ఉపాధి కూలీల తో మాట్లాడారు.

# 22వ తేదీన డయల్ యువర్ ఆర్టీసీ డి.ఎం

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎపిఎస్ ఆర్టీసీ మదనపల్లి 1 మరియు 2 డిపోల పరిధిలో ఆర్టీసీ బస్సుల వల్ల కలిగే ఇబ్బందులు, సమస్యలు ఆదాయం పెంచుకొనుట కొరకు సలహాలు సూచనలు కోసం ఈ నెల 22వ తేది జరిగే డయల్ యువర్ డిఎం కార్యక్రమలో తెలపాలని డిపో మేనేజర్ వెంకట రమణా రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో సెల్ నెంబర్ 9959225676ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# సమన్వయం పాటించండి

## ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు, మేజర్ న్యూస్ మైదుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మండల నాయకులు సమన్వయం పాటించాలని ఎమ్మెల్యే రఘురాం రెడ్డి సూచించారు. ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడమే కాకుండా శ్రమించి మన గెలుపు కోసం మీరు కృషి చేశారని ,అందుకు మీ అందరికీ పేరుపేరునా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని తెలిపారు.ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు అధినాయకుడి ప్రోత్సాహకంతో గ్రామాలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రజలను రెచ్చగొట్టే ధోరణికి సిద్ధమయ్యారని ,దాడులు చేస్తున్నారని ,అందువల్ల మీరందరూ అప్రమత్తంగా ఉండి , సంయమనం పాటించాలని సూచించారు. ఎందుకంటే ఈ ఎన్నికలలో పోలీసు వారి పాత్ర మనం మెచ్చుకోదగిందని, సాధ్యమైనంత వరకు వారి కర్త వ్యాన్ని నిష్పక్షపాతంగానే నిర్వహించారని, కొన్నిచోట్ల పోలీసులు కొంత పక్షపాత వైఖరిని అవలంబించినప్పటికీ వైసిపి నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. మనం ప్రజల మనసులో స్థానం సంపాదిం చాలి తప్ప ఎదుటి పార్టీ వారిని దూషించడం కానీ దాడులకు చేయడం గాని మన సిద్ధాంతం కాదని, వారు ఎంత రెచ్చగొట్టినా ఏం చేసినా సాధ్యమైనంత వరకు మీరందరూ ఓర్పు వహించాలని ,చట్టం తన పని తాను చేస్తుందని, కడప జిల్లా పోలీసుశాఖ ఈ విషయంలో చాలా సీరియస్ గా ఉన్నారని, కాబట్టి దాడులకు తెగబడిన వారిని ఆయన చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటారు. మీరందరూ సంయమనముతో ఓర్పు వహించాలని కోరారు.

# గొడవలు, అల్లర్లకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల మండల పరిధిలోని వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు రాజకీయపరంగా ఎటువంటి గొడవలు, అల్లర్లు లేదా అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా దూరముగా వుండాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధముగా సోషల్ మీడియాలో రెండు పార్టీల మధ్య రెచ్చగొట్టే పోస్ట్ లు గానీ లేదా వ్యాఖ్యలు గానీ చేయరాదని గుర్తు చేశారు. పులివెందుల నియోజకర్గ పరిధిలో ఎటువంటి చిన్న గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణములో ఎన్నికలు ముగిసినందున, మున్ముందు కూడా వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అదే సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు వారికి సహకరించాలని ఏదైనా సమస్యలు, సమాచారం వున్న యెడల వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. కాదని ఎవరైనా గొడవలకు అల్లర్లకు పాల్పడితే పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలంలోని కేసాపురం గ్రామం అటవీ ప్రాంతంలో చెట్టుకు వేలాడుతున్న శవాన్ని కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు. అడవి ప్రాంతంలో ఒక మహిళ 20 సంవత్సరాలు వయసుగల చెట్టుకు వేలాడుతున్నట్లు అడవి ప్రాంతంలో మేకలు గొర్రెలు, కాపర్ల ద్వారా సమాచారం రావడంతో చిన్నమండెం పోలీసులు అక్కడికి చేరుకొని వేలాడుతున్న శవాన్ని ఇవ్వడం జరిగినట్లు తెలిపారు ఆమె ఆకుపచ్చ చీర ఎర్ర అంచుగల చీర ఉన్నట్లు వారు తెలిపారు ఈ శవం వివరాలు పోలీసులు కనుగొని సమాచారం తెలుపుతామని పోలీసులు తెలిపారు

# ట్రిపుల్ఐటీ ఇడుపులపాయ పరిపాలన అధికారిగా డాక్టర్ పెనుగొండ రవికుమార్ నియామకం



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెనుగొండ రవికుమార్ ను ట్రిపుల్ఐటీ ఇడుపులపాయ నూతన పరిపాలనఅధికారిగా నియమిస్తునట్లుగా డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి గుప్తా తెలియజేసారు. డాక్టర్ పెనుగొండ రవికుమార్ అంతర్జాతీ యంగా ప్రతిష్టాత్మకమైన జపాన్ లోని యూనివర్సిటీ అఫ్ అయిజు నందు పీహెచ్డీ పూర్తి చేసి ట్రిపుల్ఐటీ ఇడుపులపాయ లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రెగ్యులర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. పది సంవత్సరాలనుండి యూనివర్సిటీ లోని కీలకమైన ఎంటెక్ కోఆర్డినేటర్ గా , ఐటీ ఇంచార్జ్గా, డిపార్ట్మెంట్ క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా ,ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కో ఆర్డినేటర్ గా, ఎస్టబ్లిష్మెంట్ సెక్షన్ కో ఆర్డినేటర్గా అదనపుబాధ్యతలను నిర్వహించడంలో క్రియాశీలకంగా వ్యవహరించి యూనివర్సిటీకి సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెనుగొండ రవికుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పరిపాలనఅధికారి బాధ్యతను కూడా క్రియాశీలకంగా నిర్వహించి యూనివర్సిటీ అభివృద్ధికి దోహదం చేసే విధంగా తన బాధ్యతను నిర్వహిస్తాను అన్నారు. తన నియామకానికి కృషి చేసిన , ఏఒ రాంభూపాల్ రెడ్డి కి,డైరెక్టర్ డాక్టర్ కుమార స్వామి గుప్తా కి,సెంట్రల్ ఏఒ భానుకిరణ్ కి,రిజిస్ట్రార్ గోపాల్ రాజుకి, వైస్ ఛాన్సలర్ విజయకుమార్ కి, ఛాన్సలర్ కేసిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు

ములకలచెరువు, మేజర్ న్యూస్ ములకలచెరువు ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు ఆన్లైన్ దరఖాస్తులు 28మార్చి 2024 నుండి స్వీకరించబడుతున్నవని దరఖాస్తుకు చివరితేది 22మే 2024కావున 2023-24 సంవత్సరంలో పదవ తరగతి చదివి పరీక్ష, వ్రాసిన అభ్యర్థులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని %httpsil-laprons.apcfss.in)/ https:// Cse. ap.gorin%.. తెలపారు. కళాశాలలో ఉచితవిద్య, విశాలమైన ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు, బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కలదని, ఇంగ్లీషు మీడియండి ఎం.పీ.సి, బై.పీ.సీ, ఎం.ఈ. సి, మరియు సి.ఈ.సీ గ్రూప్లు ఉన్నాయని, ఒక్కో గ్రూపులో 40 సీట్లూ ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధిస్తారని అన్నారు, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్లు- వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన తరగతులు ఉంటాయని, అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని, ఆరవ తరగతి విద్యార్థులకు ప్రవేశం కొరకు నిర్వహించిన పరీక్షలు లైన విద్యార్థుల మెరిట్ లిస్టులను పాఠశాల నోటీసు బోర్డు పై అతికించామని కావున అర్హులు అయినా విద్యార్థులు టిసి, స్టడీ, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రాలను, విద్యార్థి తల్లి బ్యాంకు పుస్తకము, ఆధార్ కార్డులు తీసుకుని పాఠశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 600లకు పెంచాలి



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ పెరిగిన నిత్యవసర ధరలు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి 600కు పెంచాలని కామ్రేడ్ పండుగోలమని డిమాండ్ చేశారు. సిపిఐ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓబనపల్లి గ్రామపంచాయతీ శింగ్గిరి వారి పల్లె గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండు గోల మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలి 600 రూపాయలు వరకు పెంచాలని, కుటుంబంలో ఎంతమంది ఉన్నా ప్రతి ఒకరి కి జాబ్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి పనిముట్లు ఇచ్చి, పనిముట్లు సాన పట్టే అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో ఓవనపల్లి ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కనపర్తి రాజేంద్ర, ప్రవళిక, లక్ష్మీదేవి, కిట్టయ్యతోపాటు ఉపాధి కూలీలతో మాట్లాడడం జరిగినది.

# వ్యాయమము చేదాం-అధిక రక్తపోటును నివారిద్దాం

## డాక్టర్ పి.జోత్స్న స్వర్ణలత మెడికల్ ఆఫీసర్



బద్వేలు మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తొట్టిగారిపల్లె ప్రపంచ అధిక రక్తపోటును దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ పి.జోష్నా స్వర్ణలత ఆధ్వర్యంలో ప్రజలకు సమావేశం ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది,ఈ కార్యక్రమంలో డాక్టర్ జోష్ణ స్వర్ణలత వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన ప్రతి వారికీ వైద్య పరీక్షల్లో భాగంగా రక్తపోటును ప్రతి నెల గాని, మూడు నెలలకు ఒకసారి గానీ సంవత్సరానికి రెండు సార్లు అయినా బి.పి పరీక్ష చేసుకొని అధిక రక్తపోటు ఉన్నవారికి,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందును మాత్రలు ఇవ్వబడునని, అదేవిధంగా శారీరిక శ్రమ రోజువారి వ్యాయామం కొనసాగించాలని,ఆహార నియమాలు పాటించాలని, మంచి పౌష్టికాహారము తీసుకోవాలని పేర్కొనడమైనది. కార్యక్రమంలో బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్,సిహెచ్ఓ కే చంద్రావతి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఏ.ఎన్.ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# మోటార్ వైర్ల దొంగలింపు



పుల్లంపేట, మేజర్ న్యూస్బీ ఇప్పటికే పంటల పండగ, అకాల వర్షాలకు ఈదురుగాలులతో నష్టపోతున్న రైతులకు దొంగల రూపంలో అష్ట కష్టాలు ఎదురవుతున్నాయి. పుల్లంపేట మండలంలో రైతు పొలాలలో దొంగలు పంజా విసురుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక పరిస్థితుల్లో రైతులు లబోదిబో మంటున్నారు. పొలాల్లోని మోటార్ల వద్ద ఉన్న వైర్లను దొంగలించుకుని పోవడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారింది. పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట గ్రామంలో గత నాలుగు నెలల నుండి రైతులు పొలాల్లో దొంగలు పడుతున్నారు. ఈ దొంగలు మోటార్ దగ్గర ఉన్న రాగి వైరును దొంగలించుకుని వెళ్తున్నారు. దానివలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ వైర్ ను మళ్ళీ తగిలించడానికి బోర్ నుండి పైపులు పైకి లాగాల్సి వస్తుంది. దీనివలన వాళ్ళకి ప్రతిసారి 5 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందనీ రైతులు వాపోతున్నారు. రెండు నెలల క్రితం రాగి వైరుని దొంగలించే వారిని ఓబులారిపల్లి పోలీసులు పట్టుకొని పుల్లంపేట పోలీసులకు అప్పగించారు. అయినా కూడా ఈ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఈ మధ్యన వచ్చిన ఈదురుగాలికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ ఈ దొంగల వలన నష్టపోతూనే ఉన్నారు. వైరు దొంగల పీడ ఎప్పుడు విరగడవుతుందా అని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. పోలీసు అధికారులు చొరవ తీసుకొని దొంగల ఆట కట్టించాలని పలువురు కోరుచున్నారు.

# వడ దెబ్బకు ఉపాధి మహిళా కూలి మృతి



సుండుపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా టీ. సుండుపల్లి మండలం రాయవరం గ్రామం జంగంపల్లి కు చెందిన ఉపాధి హామీ పనికి వెళ్లి మృతి చెందిన ఉపాధి కూలీ, మహిళా సమ్మెట అమరావతి అనే మహిళ మృతి. చెందరు ఎండాలు ఎక్కువ ఉండడం వాళ్ళ ఏ సౌకర్యాలు కల్పించక పోవడం వాళ్లే మహిళలు మృతి చెందు తున్నారు ఈ ఉపాధి పనులకు వెళ్లాలంటేనే భయ మేస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనై నా ఉన్నతాధికారులు స్పందించి సరైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మే పదిహేడో తేదిని ప్రపంచ రక్తపోటు దినోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా ఈరోజు కామానూరు పి హెచ్ సీ వైద్య సిబ్బంది "వ్యాయామం చేయండి రక్తపోటును నివారించండి" అనే నినాదం తో మీ రక్త పోటు ను ఖచ్చితంగా కొలవండి దానిని ఖచ్చితంగా నియచండి ఎక్కవ కాలం జీవించండి అని పెద్ద శెట్టి పల్లె లో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పై విదంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు రక్త పోటు పై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం అని స్ట్రోక్ లు గుండె పోటు లు మూత్ర పిండాల వ్యాధులకు రక్త పోటు కారణం అని ఆరోగ్య కర మైన జీవన శైలి వ్యాయామం చేయడం భావోద్రేకాలను నియత్రించు కోవడం యోగ చేయడం బిపిని అదుపులో ఉంచుకోవడం నవ్వడం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీ హె చ్ ఓ కృష్ణమ్మ హెల్త్ సూపర్వైజర్ బి ఏ వర ప్రసాద్ , హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్ చంద్ర శేఖర్ సుబ్బయ్య లక్ష్మి నారాయణ ,అంజలి సంధ్య గౌతమీ నాగలత తులసి నరసింహ , ఏఎన్ఎంలు సుజాత ఆశా కార్యకర్తలు వర లక్ష్మి లక్ష్మి దేవి మేరీ రాధిక వెంకట సుబ్బమ్మ పద్మావతి సుజాత పాల్గొన్నారు.

# యధేచ్ఛగా మట్టి తవ్వకాలు

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్: గతంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమదారులు ఎర్రమట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం కూటమి నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన అధికార పార్టీ నాయకులైన కొందరు అక్రమంగా మట్టిని తవ్వి రాత్రి సమయాల్లో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తోలుతున్నట్లు ఆరోపించారు. ఎలాంటి రాయల్టీ కుట్టకుండా అక్రమంగా మట్టిని తోలుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం దేనికి సంకేతమన్నారు. ప్రకృతి ప్రసాదించిన వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా! అని ప్రశ్నించారు. స్థానిక నేతల మాటలను కూడా బేఖాతరు చేస్తూ తమకు ఇష్టం వచ్చినట్లు మట్టిని అక్రమంగా తవ్వుతున్నారన్నారు. ఇప్పటికేనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, రామ చంద్రారెడ్డి, విజయలక్ష్మి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏపీ ఈఏపీసెట్ కేంద్రాలను తనిఖీ చేసిన వైవియు వీసీ



కడప మేజర్ న్యూస్: ఏపీ ఈఏపీ సెట్-2024 జరుగుతున్న పరీక్షా కేంద్రాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆయన కడప లోని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ అండ్ సైన్స్, కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చారు. కంప్యూటర్ బేస్డ్ పరీక్షలను పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యాలు, పరీక్షలకు సంబంధించి సాంకేతిక పరమైన అంశాల గురించి నిర్వాహకులతో మాట్లాడారు.

# రైతు సమస్యల పరిష్కారానికి ఏకం కండి



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 17: మలకలచెరువు మండలంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి రైతులంతా ఐక్యంగా ఉండాలని శుక్రవారం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు అనేక సమస్యలు ఉన్నాయని మదనపల్లి సమీపంలో టమోటా సాగు విరివిగా పండుతుందని కానీ గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని వారికి అండగా నిలబడాలని ఆయన కోరారు. గిట్టుబాటు ధర కోసం భూ సమస్యల కోసం రైతులంతా సంఘంగా పోరాటాలు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎండపల్లి వెంకటరమణ మదనపల్లి ఐఎఫ్టియు నాయకులు ఆంజనేయులు,అధ్యక్షులుగా నారాయణ ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ సహాయ కార్యదర్శి నాగరాజు కోశాధికారిగా గణేష్ కమిటీ సభ్యులుగా హేమావతి, వెంకటరమణ ఎన్నికయ్యారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

## ఇసుకాసురులపై కేసులు నమోదు చేయాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ

గుర్రంకొండ,మేజర్ న్యూస్ : గుర్రంకొండ మండలంతోపాటు పీలేరు నియోజకవర్గంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణాపై స్థానిక రెవెన్యూ,మైనింగ్,పోలీసు అధికారులు ఉక్కు పాదం మోపాలని అక్రమ ఇసుకాసురులపై పోలీసు కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు,పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి యం.సాంబశివ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాట మురళిలు కోరారు.శుక్రవారం గుర్రంకొండ మండలం,తరిగొండ పంచాయతీ రామానాయుని చెరువులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సాంబశివ, మురళి చెరువును పరిశీలన చేశారు.ఈ సందర్భంగా సాంబశివ,మురళి మాట్లాడుతూ ప్రతి రోజూ రామానాయుని చెరవులో పట్టపగలే అక్రమార్కులు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నా రెవెన్యూ,మైనింగ్ శాఖ అధికారులు ఏమాత్రం కోలేదని,అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని వారు ఆరోపించారు.చుట్టు ప్రక్కల గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణా గురించి అధికారులకు తెలియజేసినా గ్రామస్థులు మాటలకు విలువ లేదని తెలిపారు. ఇసుక,మట్టి అక్రమ రవాణా గురించి పత్రికల్లో వచ్చినప్పుడు మాత్రం అధికారులు హడావిడి చేస్తున్నారే తప్పా ఇసుకాసురులపై ఎందుకు పోలీసు కేసులు నమోదు చేయాలేదో ప్రజలకు అధికారులు సమాధానం చెప్పాలని కోరారు.అనునిత్యం చెరువులు,గుట్టలు కుంటలపై స్థానిక రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సచివాలయ అధికారులు నిఘా ఉంచాలని పీలేరు నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టి భూగర్భ జలాలు పెంపొందించడానికి అధికారులు చొరవ చూపాలని కోరారు.

# చల్లబడ్డ వాతావరణం



వీరబల్లి మేజర్ న్యూస్: వీరబల్లి మండలంలో నిన్నటి వరకు భగభగ మండి పోయిన భానుడు శాంతించి ఉరుములు. మెరుపులతో కూడి పలుచోట్ల వర్షం పడడంతో వేసవి తాపం నుండి మండల ప్రజలకు కొంత ఉపశమనం కలిగినట్లు అయ్యింది మండల వ్యాప్తంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడి పోయి మొన్నటి వరకు ఎండలు దంచి కొట్టడంతో ప్రజలు బెంబేలెత్తి పోయారు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడమే కాకుండా ఇదివరకు కురిసిన వర్షానికి తోడు మరల తేలికపాటి వర్షం పడడంతో వాతావరణం చల్లబడి పోయింది. వేడి గాలుల స్థానంలో చల్లటి గాలులు ఊరట నిస్తూ. మొన్నటి వరకు మండల వ్యాప్తంగా ఉష్ణోగ్రత 43 డిగ్రీలకు పై బడి 46, 47 డిగ్రీల వరకు వెళ్ళింది. ఒక్కసారిగా వాతావరణంలో చోటుచేసుకున్న మార్పు లతో ఉష్ణోగ్రత కూడా తగ్గుముఖం పట్టి ఉక్కపోత నుండి ప్రజలకు ఊరటను లభించింది. ఎండ వేడికి ఉక్కిరిబిక్కిరి అయి పోయి భరించలేని ఉపతాపంతో ప్రజలు అలాడిపోయారు.

# నేడు శ్రీ వాసవి మాత జన్మ దినోత్సవం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ : నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన సంద ర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామంలోని మెయిన్ బజార్‌లో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు సోమిశెట్టి. మనో హర్ బాబు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ తేదీ శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జన్మ దినం సందర్భంగా ఆలయంలో ఉన్న అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేకువ జామున 5:00 గంటల నుం చి అమ్మవారి సుప్రభాత సేవతో ప్రారంభమై ఉదయం 7:00 గంటల నుంచి 9:30 వరకు అమ్మవారికి శ్రీ సూక్త,పురుష సూక్త, ప్రకారంగా పంచామృత అభిషేకాలు నూతన వస్త్రధారణ అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలు మహా నివేదన, మంత్రపుష్పము మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 6:00 గంటల నుంచి 7:00 గంటల వరకు ఆర్యవైశ్య మహిళలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సహస్రనామ, అష్టోత్తర కుంకుమార్చన అత్యంత వేడుకగా అమ్మవారి గ్రామోత్సవం నిర్వహి స్తున్నట్లు కావున మండలానికి చెందిన ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి వచ్చి అర్చకులు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్ర సాదాలు స్వీకరించి గ్రామోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది.

## ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

### పట్టణ సీఐ శంకర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఘర్షణల కు దిగి అలజడులను సృష్టిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని పట్టణ సీఐ శంకర్ రెడ్డి అన్నారు. శు క్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పట్టణ పోలీస్ పరిధిలో ఎలాంటి అలజడులు, సమస్యలు, గొడవలు మరియు అల్లర్లు సృష్టించే విధంగా ఎవరైనా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా బహిష్కరణ, పీడీ యాక్టు సైతం పెట్టడం జరుగుతుంది అన్నారు. రౌడీషీటర్లు, గొడవలు, అల్లర్లు సృష్టిం చే వారు, సోషల్ మీడియాలో పార్టీలకు మరియు వర్గాలకు మధ్య రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసేవారు, పోస్టులు పెట్టే వారు జాగ్రత్తగా వ్యవహరించు కోవాలని ఆయన హెచ్చరించారు.

## జేఎన్టీయు కళాశాల బీటెక్ ఫలితాలు విడుదల



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో మార్చి, ఏప్రిల్ -2024 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్ 20)రెగ్యులర్, బీటెక్ మొదటి, రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరంరెండవసెమిస్టర్( ఆర్15)సప్లిమెంటరీ, బీటెక్ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం(ఆర్20) సప్లిమెంటరీ పరీక్ష ఫలి తాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ యం.సూర్యనారా యణ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసి నందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొ డాక్టర్ ఎస్.హుస్సేన్ వలి మరియు డాక్టర్ యం.సాంబయ్య లను ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్ సైట్‌లో పొందుపరిచా మని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యం.సూర్యనారాయణ రెడ్డి, పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

# శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో వెలిసిన శ్రీ పద్మావతి సమేత వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. శని వారం నారాయణ వనములో శ్రీనివాసులు పద్మావతి దేవిని పరిణయమాడిన విశిష్ట శుభ రోజు అని పేర్కొన్నారు. స్వస్తిశ్రీ క్రోధినామ సం"ము వైశాఖ మాసము శుక్లపక్షం దశమి తిథి శనివారం సాయంకాలం చంద్రుని వెలుగు లో 6 గం"ల నుండి 8 గం"ల లోపల గోధూళి లగ్నం పుష్యరాంశము నందు శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం జరుగునున్నదని తెలియజేశారు. శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం తిలకించి శ్రీవారి తలంబ్రాలు మరియు అల్పాహారము స్వీకరించి నూతన వధువరుల ఆశీర్వాదములు ప్రతి ఒక్కరు స్వీకరించాలని కనుక భక్తులందరూ పాల్గొనాలని కోరారు. రాత్రి 8.00గం"లకు శ్రీవారి అల్పాహార ప్రసాదము, శ్రీవారికి చదివింపులు స్వీకరిం చబడునని పేర్కొన్నారు. ఎంతో అంగరంగ వైభవంగా ఈ కళ్యాణ మహో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. కావున ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులంతా హాజరై స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు అందుకోవా లని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కొత్త ఏఓ నియామకం



వేంపల్లె మేజర్‌న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ కొత్త పరిపాలన అధికారి(ఏఓ)గా డాక్టర్ పెనుగొండ రవికుమార్ నియామకమయ్యారు. శుక్రవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు కల్పించినందుకు క్రియాశీలకంగా నిర్వహించి, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పూర్వపు ఏఓ రామభూపాల్ రెడ్డి, డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, సెంట్రల్ ఏఓ భాను కిరణ్, రిజిస్ట్రార్ గోపాల్ రాజు, వైస్ ఛాన్సలర్ విజయ కుమార్, ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. చెంచురెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తేలికపాటి వర్షం.. చల్లబడ్డ వాతావరణం



వీరబల్లి మేజర్‌న్యూస్: వీరబల్లి మండలంలో నిన్నటి వరకు భగభగ మండి పోయిన భానుడు శాంతించి ఉరుములు. మెరుపులతో కూడి పలుచోట్ల వర్షం పడడంతో వేసవి తాపం నుండి మండల ప్రజలకు కొంత ఉపశమనం కలిగినట్లు అయ్యింది మండల వ్యాప్తంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడిపోయి మొన్నటి వరకు ఎండలు దంచి కొట్టడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడమే కాకుండా ఇదివరకు కురిసిన వర్షానికి తోడు మరల తేలికపాటి వర్షం పడడంతో వాతావరణం చల్లబడిపోయింది. వేడి గాలుల స్థానంలో చల్లటి గాలులు ఊరట నిస్తూ. మొన్నటి వరకు మండల వ్యాప్తంగా ఉష్ణోగ్రత 43 డిగ్రీలకు పై బడి 46, 47 డిగ్రీల వరకువెళ్ళింది. ఒక్కసారిగా వాతావ రణం లో చోటుచేసుకున్న మార్పు లతో ఉష్ణోగ్రత కూడా తగ్గుముఖం పట్టి ఉక్కపోత నుండి ప్రజలకు ఊరటను లభించింది. ఎండవేడికి ఉక్కిరిబిక్కిరి అయి పోయి భరిం చలేని ఉప తాపంతో ప్రజలు అలాడిపోయారు.

# ఆ గట్టునుంటావా.. ఈ గట్టునుంటావా...

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గమైన పుంగనూరులో కూడా గెలుపోటములపై, మెజార్టీ పై భారీగా బెట్టింగులు కొనసాగుతున్నాయి. స్థానికులే కాకుండా వివిధ జిల్లాలకు చెందిన బెట్టింగ్ బాబులు అన్నమయ్య జిల్లాలో అడుగుపెట్టి కోట్ల రూపాయలు పందాలు కాస్తూ కాయిస్తూ మధ్యవర్తులుగా కూడా బాగానే వెనకేసుకు నేందుకు సిద్ధమయ్యారు.

### కడప జిల్లాలోనూ ఇదే తంతు

కడప జిల్లాలో కూడా బెట్టింగ్ జోరు కొనసాగుతుంది. ఫలితాలకు ఇంకా 17 రోజులు ఉన్న ఈ లోపల వందల కోట్లు చేతులు మారే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా కడప పార్లమెంటుపై బెట్టింగ్ రాయుళ్ళు ప్రధానంగా దృష్టి సారించారు. పార్లమెంటు పరిధిలో గెలు పోటములపై, మెజారిటీపై భారీగా బెట్టింగ్లు కొనసాగుతున్నాయి. అలాగే కడప అసెంబ్లీ విషయంలో కూడా భారీగా బెట్టింగులు జరుగుతున్నాయి. బెట్టింగ్ పెట్టే వాళ్ళని ఆశ్రయిస్తూ మధ్యవర్తులు కూడా ఐదు నుంచి పది శాతం కమిషన్ వసూలు చేసుకుని ఫలితాలలో భారీగానే లాభపడే అవకాశాలు ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫలితాలపై ఎవరికి అంచనా లేకపోవడం, హోరాహోరీగా పోరు జరగ డంతో పరిస్థితి కొంతమంది మధ్యవర్తులకు అనుకూలంగా మారింది. మరి చూడాలి బెట్టింగ్ పెట్టి ఎవరు రోడ్డు పాలవుతారో, ఎవరు కోటీశ్వర్లు అవు తారో. ఈ బెట్టింగ్ బాబులను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారం భిస్తే కొంతవరకైనా కొన్ని జీవితాలు బుగ్గి పాలు కాకుండా కాపాడగలరని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కడపగడపలో ఎగిరే జెండా ఎవరిది?

మొదటి పేజీ తరువాయి

కడప ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు టిడిపి అభ్యర్థి మహిళ కావడం, ఆమెపై కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తో కడప అసెంబ్లీ పరిధిలోని మహిళలు ఈ విషయంపై కూడా ఆలోచించే విధంగా మా ధవి రెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్లడంతో భారీ ఎత్తున పోలింగ్ సమయంలో ఆమెకు మద్దతు లభించినట్లు సమాచారం. మరి సాధారణంగా రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యేకు, అధికారంలో ఉండే ప్రభుత్వానికి ఉండే వ్యతిరేకతకు తోడు మాధవ రెడ్డి, అంజద్ భాషల మధ్య జరిగిన మాటల తూటాలు, కడప అసెంబ్లీలో సమ స్యలను ఎత్తి చూపిన టిడిపి అభ్యర్థి ప్రచారానికి చాలామంది మద్దతు ఇచ్చినట్లు సమాచారం. అయితే టిడిపి అభ్యర్థి ఎంత ప్రయత్నించినా కడప జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండడం, మైనారిటీలు అండగా ఉండడం, బలమైన నాయకత్వం ఉండడంతో గెలుపోటములపై మాత్రం ఎవ్వరు అంచనా వేయలేకున్నారు. ఎవ రు గెలిచినా రెండు మూడు వేల ఓట్ల మెజార్టీతో తప్ప భారీ మెజార్టీ ఉండదని, సైలెంట్ ఓటింగ్ ఎవరిని విజేతను చేస్తుందో, ఎవరి కొంప ముంచనుందో అని పలువురు చర్చించుకుంటున్నారు. మొత్తానికి వైసీపీకి గెలుపు నల్లేరు మీద నడకే అనే పరిస్థితి నుండి టిడిపి మహిళా అభ్యర్థి మాధవి రెడ్డి పోరును రసవత్తరంగా మార్చేశారు. కడప ప్రజల అభిప్రాయం మేరకు అందరు మాధవి రెడ్డి గెలుస్తుందంటే, మరికొందరు అంజద్ భాష గెలుస్తారని చెప్తున్నారంటే కడప అసెంబ్లీలో పరిస్థితి ఎంత హోరా హోరీగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# భక్తి శ్రద్ధలతో దీపారాధన మహోత్సవం

## వందలాది మందికి అన్న ప్రసాద వితరణ : డాక్టర్ ఆపినపల్లి భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,కదిరి రోడ్డు నందు వెలసిన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ఆరాధన మహోత్సవ వేడుకలు నాల్గవ రోజు కొనసాగాయి.ఆలయ అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ,నవయుగ స్వర్ణకార సంఘం మరియు విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పర్యవేక్షణలో మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.ఈనెల 14వ తేదీన ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి.ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పుర ప్రజలు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షానికి పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ,శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పంచామృతా భిషేకము, ఆరాధన మహోత్సవం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం దీపారాధన, షాడశోపచార పూజ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. శనివారం ఉదయం సుప్రభాత సేవ,కలశ ఉద్వాసన,ధ్వజ అవరోహణ, మహా మంగళహారతి కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరా చారి మాట్లాడుతూ ప్రతి యేటా ఆనవాయితీగా వీర బ్రహ్మేం ద్ర స్వామి వారి ఆరా ధన మహోత్సవాలకు ఈ ఏడాది పెద్దఎత్తున భక్తులు తరలి రావ డం, సంతోషంగా ఉందని, అన్న ప్రసాదాన్ని స్వీకరించడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పండుగ వాతావర ణంలో జరుగుతున్న వేడుకల్లో భక్తులు స్వచ్ఛందంగా పాల్గొనడం జరుగు తొందని, స్వామి వారి ఆశీస్సులు భక్తులందరికీ ఉండడం తో పాటు ప్రజలకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడు కున్నారు. యుగంధర ఆచారి మాట్లాడుతూ స్వామివారి ఆరాధన మహోత్సవాలలో పాల్గొని వేడుకలను జయప్రదం చేసిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ, సహ కారాలను అందించా లని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వి.వీర బ్రహ్మాచార్యులు, స్వరూపాచారి, విశ్వే శ్వర ఆచారి, ఆదినారాయణ అచారి, చిన్నఅచారి, ప్రసాద్, దిలీప్, బ్రహ్మయ్య అచారి, నారాయణ ఆచారి, చంద్ర, ప్రభాకర్, లక్ష్మి నారాయణ ఆచారి, విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ, స్వర్ణకార సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద, సిద్ధ వైద్య విధానాలు నేటికీ అనుసరణీయమే

## ఎల్ఐసి ఎస్డిఎం రవికుమార్



కడప సిటి మేజర్ న్యూస్: ఆధునిక వైద్యం బాగా విస్తరించిన నేటి కాలంలో కూడా, ప్రాచీన వైద్య విధానాలైన ఆయుర్వేద, సిద్ధ వైద్య విధానాలు నేటికీ అనుసరణీయమని కడపఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఎల్ఐసి – శాంతిగిరి ఆయుర్వేద సిద్ధ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ చెక్ అప్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. ఆయుర్వేదం వ్యాధిని నయం చేయడంపై దృష్టి పెడితే, సిద్ధ ఆరోగ్యాన్ని సమకూరుస్తుందని, శారీరక వ్యవస్థ మొత్తాన్ని పునరుజ్జీవం చేస్తుందని అన్నారు. మొండి వ్యాధుల్ని, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలని పరిష్కరిం చడంలో ఈ వైద్య విధానాల ప్రాధాన్యత అందరూ గుర్తిస్తున్నారని అన్నారు. ఏ వైద్య విధానం ఎంచుకుంటా మన్నది వ్యాధి స్వభావం పై ఆధారపడి ఉంటుందని అన్నారు. శాంతిగిరి ఆయుర్వేద–సిద్ధ హాస్పిటల్ బాధ్యులు, వైద్య శిబిరంలో పాల్గొన్న ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ్ అజయ్, డాక్టర్ వందన టి.యస్. మాట్లాడుతూ వెన్ను నొప్పి, మోకాళ్ళ నొప్పి, కీళ్లనొప్పి, చర్మసంబంధ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, నాడీ సంబంధిత సమస్యలు వీటికి శిబిరంలో కన్సల్టేషన్, వైద్య సేవలు అందించా మని అన్నారు. కడపలో వున్న దేవుని కడప లో వున్న తమ కేరళ ఆస్పత్రిలో ఇన్ పేషెంట్, వార్డ్ రూమ్ ల సౌకర్యాలతో సాంప్రదా యక పంచకర్మ వైద్యాన్ని కూడా అందిస్తున్నామని, రాష్ట్రం లోని పలు జిల్లాల నుండి రోగులు వచ్చి వైద్య సేవలు పొందుతున్నా రని అన్నారు. 50 మంది పైగా ఉపయోగించుకున్న ఈ ఉచిత శిబిరంలో శాంతి గిరి ఆసుపత్రి మేనేజర్ మోహనన్, సీనియర్ అసిస్టెంట్ పుష్పలత, సీనియర్ థెరపిస్టులు మను, మిథున్ సేవలు అందించారు.

ఎల్ఐసి ఓ.ఎస్. మేనేజర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజు, ఆనందరావు, రఘునాథ్ రెడ్డి, అవధానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మిట్స్ కళాశాలలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ విభాగము వారు శుక్రవారం ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ దినం మనం ప్రపంచంలోని గొప్ప నాటకకర్త విలియం షేక్స్పియర్ పుట్టినరోజు జ్ఞాపకార్థంగా జరుపుకుంటున్నా మన్నారు.ఆంగ్ల భాష యొక్క అత్యంత ప్రసిద్ధ నాటక రచయితగా, షేక్స్పియర్ ఆధునిక ఆంగ్లంపై కూడా భారీ ప్రభావాన్ని చూపాడు.ఆంగ్లభాష గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.అతను వ్రాసే సమయంలో,16 మరియు 17 వ శతాబ్దాలలో,ఆంగ్ల భాష చాలా మార్పులకు గురైంది.మరియు భాషతో షేక్స్పియర్ యొక్క సృజనాత్మకత అంటే అతను వందలాది కొత్త పదాలు మరియు పదబంధాలను అందించాడన్నారు.అవి నేటికీ మనం ఉపయోగించబడుతున్నాయని,ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఆయన జ్ఞాపకార్థం జరుపు కోవడం విద్యార్థులకు ఆయన గొప్పదనం గురుంచి తెలుసుకోవడం చాలా అవసరమన్నారు.విద్యార్థులు స్టాన్లీ హౌటన్ రచించిన “ది డియర్ డిపార్టెడ్: ఎ కామెడీ ఇన్ వన్ యాక్ట్ “ నవలను నాటికగా చేసి శ్రోతలను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్ బసబి చక్రబర్తి, విభాగాధిపతి డాక్టర్ అత్తర్ సమీనా ఖాన్,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

# పలకరించిన తొలకరి వర్షాలు పులకరించిన అన్నదాతలు

## ఖరీఫ్ సాగుకు ఎంతో అనుకూలం

మదనపల్లె,మేజర్ న్యూస్ : తొలకరి వర్షాలు పలకరించాయి.గత వారం రోజులుగా మదనపల్లి డివిజనులో కురుస్తున్న వానలు ఖరీఫ్ సాగుకు ఎంతో అనుకూలంగా మారనున్నాయి.దీంతో అన్నదాతల ఇంట ఆనందం వెల్లి విరిసింది.ఏడాది కాలం పాటు సరైన వర్షాలు లేక కరువు ఛాయలు ఏర్పడ్డాయి,భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లు నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్నల్లో ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సాగుకు అన్నదాతలు సిద్ధమయ్యారు.ముఖ్యంగా తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు నియోజకవర్గాలలోని మండలాలలో భారీ వర్షాలు నమోదయ్యాయి.దీంతో వంకలు సాగి,చిన్న చిన్న కుంటలు సైతం నిండిపోయి భూగర్భ జలాలు మట్టం పెరిగాయి.అంతేకాకుండా భారత వాతావరణ శాఖ ప్రజలకు శుభవార్త చెప్పింది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే దేశంలో ప్రవేశిస్తాయని, జూన్ 1 నాటికి కేరళ తీరాన్ని తాగుతాయని చెప్పడంతో వర్షాలు సాధారణం కంటే ఎక్కువగా కురిసే అవకాశం నిపుణులు చెబుతున్నారు.ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,అటు వ్యవసాయానికి,తాగునీటి సమస్యను తీరుస్తాయనడంలో ఎటువంటి సందేహము లేదు.

# గొడవలు పడితే గ్రామ బహిష్కరణ

రాజంపేట, మేజర్ న్యూస్ : గొడవలకు పాల్పడితే గ్రామ బహిష్కరణ చేస్తామని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని ప్రజలకు మరియు వివిధ రాజకీయ పార్టీల వారు ఎవరైనా రాష్ట్రంలో జరుగుతున్న పోస్ట్ పోల్ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని గొడవలకు పోతే ఎంతటి వారైనా సరే కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు.



# కొనసాగుతున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు

## నేడు ఆర్యవైశ్య యువకులచే బైక్ ర్యాలీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీవాసవి జయంతిని పురస్కరించుకొని మదనపల్లి నందు వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్స వాలు ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఆర్యవైశ్య యువజన సంఘం, వినాయక చవితి కమిటీ సంఘం,శ్రీ వాసవీ మహిళా సంఘం, శ్రీ వాసవీ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ హోమ్,వాసవీ క్లబ్,ఆర్యవైశ్య యువశక్తి, శ్రీ వాసవీ ట్రస్ట్,వివిధ మహిళా అనుబంధ సంస్థల సహకారంతో భక్తి శ్రద్ధల తో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సుప్రభాతం, పూజలు, అభిషేకము నిత్యకైంకర్యము, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం చిన్నారి దేవత శ్రీయ గానకచేరి, అన్నమా చార్య కీర్తనలు అమ్మవారి కీర్తనలు, అమ్మవారికి ప్రత్యేక అలం కరణతో ప్రాకారోత్సవము, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ఈ జయంతి మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవీ అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రు లయ్యారు. శనివారం సుప్రభాతం, కన్యకలు, దంపతులచే గంగ తెచ్చుట, స్వస్తి వాచనం, కలశస్థాపన, నవగ్రహ పూజ, అమ్మవారికి పంచామృ తాభిషే కం, విశేష అలంకారం, గణపతి హోమం, నవగ్రహ హోమం, మృత్యుం జయ హోమం, వాసవీ మాత మూలమంత్ర హోమం, పూర్ణా హుతి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, ఆర్యవైశ్య యువకు లచే ఆర్యవైశ్య హాస్టల్ నుండి బైక్ ర్యాలీ, మధ్యాహ్నం ఆర్యవైశ్య కళ్యాణ మండ పం నందు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవిని ప్రత్యేక అలంకారములతో అంగరంగ వైభవంగా పుష్పపల్లకి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.

# పచ్చిరొట్ట... దిగుబడిలో దిట్ట

## జీలుగ సాగుతో రైతుకు మేలు - భూసారం పెంచే జీలుగ, పిల్లిపెసర,జనుము విత్తనాలు

## సరైన అవగాహన లేక రసాయనిక ఎరువుల వినియోగం





చెన్నూరు, మేజర్‌న్యూస్ : కొన్నిరోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది.ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతులు దుక్కులు దున్నడంలో నిమగ్న మయ్యారు.భూసాంద్రత, వాటిలోని పోషకాలను పెంచడం కోసం గతంలో రైతులు పశువుల ఎరువును సంప్రదాయ ఎరువులుగా పొలాల్లో వేసి కలియ దున్నేవారు.ప్రస్తుతం సంప్రదాయ ఎరువుల స్థానంలో రసాయన ఎరువులు ఉపయోగం ఎక్కువ అవుతుంది.దీంతో వ్యవసాయ భూములు వాటి సహజ లక్షణాలను కోల్పోయి, భూమిలోని సూక్ష్మపోషకాలు చనిపోతున్నాయి. విపరీతంగా రసాయనిక ఎరువులు ఉపయోగించడంతో సాగు భూములు కలుషితం అవుతున్నాయి. సారం కోల్పోయిన భూముల్లో మంచి దిగుబడులు వచ్చేలా చేయాలంటే సంప్రదాయ ఎరువులైన జీలుగ,పచ్చిరొట్ట, పిల్లిపెసర వంటి వాటిని పంటకు ముందు భూములలో పెంచితే భూసారం పెరిగే అవకాశం ఉంది. ప్రతి ఏడాది ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఈ విత్తనాలను సరఫరా చేస్తున్నా రైతులకు వాటి వినియోగంతో కలిగే లాభాలపై సరైన అవగాహన లేకపోవడంతో పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదు.జీలుగ సాగుతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని శాస్త్రవేతలు అంటున్నారు.పచ్చి రొట్ట సాగు దిగుబడిలో దిట్ట అంటున్నారు రైతులు.


### భూసారం పెంచడంలో అగ్రభాగం

సంప్రదాయ ఎరువులుగా ఉపయోగించే జీలుగ,పిల్లిపెసర, జనుము పంటలను వరి సాగుకు ముందు పొలంలో పెంచడం వల్ల భూసారం పెరగనుంది.భూసారం పెంచడంలో ఇవి అగ్రభాగంలో ఉన్నాయి.నేల స్వభావాన్ని బట్టి ఆయా పంటలను సాగు చేసుకోవడం వల్ల నేల క్షీణతను తగ్గించవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.నెల రోజులకు ముందు జీలుగ,పిల్లిపెసర, జనుము విత్తనాలను చల్లుకోవాలి.నాటు వేసే నాటికి పెరిగిన ఆ మొక్కలను పొలంలోనే కలియదున్నాలి.ఈ విధంగా చేయడం వల్ల గాలిలో ఉండే నత్రజని భూమిలో ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా ఈ పంటలు సహకరిస్తాయి. విత్తనాలు జల్లిన నాటి నుంచి 25 నుంచి 30 రోజుల్లోనే పంట ఏపుగా పెరుగుతుంది.ఎకరానికి 10 నుంచి 15 కిలోల విత్తనాలు అవసరం ఉంటుందని అధికారులు అంటున్నారు. ఏపుగా పెరిగిన మొక్కలను మొదళ్ల వద్ద కత్తిరించాలి.లేదా రోటోవేటర్ సహాయంతో కలియదున్నాలి.అనంతరం సూపర్ ఫాస్పేట్‌ను దుక్కిలో వేయాలి.సూపర్ ఫాస్పేట్‌తో మొక్కల అవశేషాలు బాగా కుళ్లి పచ్చిరొట్ట ఎరువులుగా తయారవుతాయి.

### జీలుగతో లాభాలు

పొలంలో జీలుగను కలియదున్నడం వల్ల అవి నేలకు,ఆపై వేసే పంటలకు విశేషమైన లాభాలు అందిస్తుంది. ప్రధాన పంట సాగుకు ముందస్తుగా నేలను సిద్ధంచేస్తుంది. జీలుగ సాగుతో మూడు టన్నుల పచ్చిరొట్ట ఎరువులు లభిస్తాయి.మొక్కలకు రెండు శాతం నత్రజని, సూపర్ ఫాస్పేట్‌ను అదనంగా అందిస్తాయి. జింక్, మాంగనీసు, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతువులను పంటకు చేకూర్చుతాయి. నేలలో కరగని మూలకాలను పంటకు అనుకూలంగా మార్చుతాయి నీటి నిల్వ సామర్థ్యం పెంచుతాయి.నేల సహజ మిత్రులైన వానపాముల ఉత్పత్తికి దోహదం చేస్తాయి. లెగ్యూ జాతికి చెందిన మొక్క కావడంతో వేర్లతో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉంటుంది. తుంగ, గరక వంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుంది

# శ్రీ సీతాదేవి జన్మ దినోత్సవ వేడుకలు





ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ సీతాదేవి(అయోనిజ) జన్మదిన సందర్భంగా రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం సాయంత్రం ఆలయ అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు తదితర సిబ్బంది అమ్మవారి పూజా కార్యక్రమాలకు కావలసిన పూజా సామాగ్రి పుష్పాలు తీసుకొని మేళ తాళాలతో ఆలయ ప్రదక్షణ గావిస్తూ ఆలయంలోకి ప్రవేశించారు. అనంతరము అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో వివిధ రకాల ఆభరణాలతో పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించి ఆలయ మధ్యమండపంలో పల్లకిపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ స్వస్తి పుణ్యావాచనము, విశ్వక్సేనుని ఆరాధన, మహా గణపతి పూజ, మహా కలశ పూజ నిర్వహించి లక్ష్మీ సూక్త, విష్ణు సూక్త, శ్రీ సూక్త,పురుష సూక్త, మంత్రపుష్ప ప్రకారంగా అమ్మవారి పుష్పయాగం నిర్వహించడం జరిగింది. సీతాదేవి జన్మదినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్లను తనివితీరా దర్శించి తీర్థ ప్రసాదములు మంగళహారతి గైకొని పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది.



# గొడవలను ప్రోత్సహించవద్దు

## సీఐ చిరంజీవి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఈనెల 13వ తేదీన ఎన్నికలు అయిన అనంతరం మన రాష్ట్రంలో జరుగుతున్న పోస్ట్ పోల్ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే గొడవలను ప్రోత్సహించిన అలాగే గొడవల్లో పాల్గొన్న వారిపై హత్యాయత్నం లాంటి నాన్ బెయిలబుల్ కేసులు రిజిస్టర్ చేసి వెంటనే రిమాండ్ కి తరలించి జైల్ కి పంపడం జరుగుతుందని , అదేవిధంగా రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేసి, మండల మరియు జిల్లా బహిష్కరణ చేయడం జరుగుతుందని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు.కావున పోరుమామిళ్ల సర్కిల్ లోని పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు, రాజకీయ నాయకులు దయచేసి ఎవరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు అని, ఏదైనా సమస్యలు వుంటే పోలీస్ స్టేషన్ లలో సంప్రదించమని పోలీస్ శాఖ తరుపున సిఐ చిరంజీవి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# యోగా చేయండి రక్తపోటును నివారించండి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పిహెచ్సి వైద్య సిబ్బంది "వ్యాయామం చేయండి రక్తపోటును నివారించండి" యోగాను చేయండి రక్త పోటును నివారించండి" అనే నినాదంతో పురవీధుల గుండా శుక్రవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బంది యోగ నిర్వహించడం జరిగింది. మరియు 30 సంవత్సరములు పైబడిన వారికి బీపీ పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంపత్ కుమార్,హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటసుబ్బయ్య,ఎల్టి రమణ కుమార్, ఎఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిధులు చెల్లిస్తున్న జగన్ సర్కార్



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: నేటినుండి డి బి టి పథకాల చెల్లింపు ప్రారంభం కానుందని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ తెలియజేశారు. వైయస్సార్ ఆసరా జగనన్న విద్యా దీవెన వైయస్సార్ చేయూత వైఎస్ఆర్ ఈబిసీ నేస్తం వైయస్సార్ కళ్యాణమస్తు షాది తోఫా మొదలగు పథకాలను చంద్రబాబు బృందం ఫిర్యాదుల తో అడ్డుకోవడంతో కేంద్ర ఎన్నికల సంఘం లబ్ధిదారులకు డిబిటి చెల్లింపులను పోలింగ్ ముందు చేయకూడదని ఆదేశాలు జారీ చేసిందని వీటి ద్వారా అనేకమంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు మహిళా మణులు చాలా ఇబ్బంది పడ్డారని కానీ జగన్ సర్కార్ రెండు మూడు రోజుల్లో పథకాలను పూర్తిగా జగన్ సర్కార్ చెల్లిస్తుందని పొదుపు సంఘాల వారికి ఆసరా పథకం నిధులు కింద.1,480 వారి ఖాతాల్లోకి వేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎన్నికల కోసమే ఈ పథకాలు అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం నిరూపించిందని పైడిపల్లి కొనియాడారు.

## పోస్ట్ పోల్ సంఘటనల నేపథ్యంలో గొడవల పై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్.ఐ. నాగ మురళి



కలసపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు పోస్టు పోల్ సంఘటనలను దృష్టిలో పెట్టుకొని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆదేశాల మేరకు శుక్రవారం కలసపాడు ఎస్.ఐ. నాగమురళి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత మన రాష్ట్రంలో జరుగుతున్న పోస్ట్ పోల్ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే గొడవలను ప్రోత్సహించిన, గొడవల్లో పాల్గొన్న వారిపై అటెంప్ట్ మర్డర్ లాంటి లినాన్ బెయిలబుల్ కేస్ లు రిజిస్టర్ చేసిలి వెంటనే రిమాండ్ కి తరలించి జైలుకి పంపడం జరుగుతుందని యస్ ఐ నాగ మురళి పేర్కొన్నారు. అదే విధంగా రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేసి, మండల మరియు జిల్లా బహిష్కరణ చేయడం జరుగుతుంది.,కాబట్టి పోరుమామిళ్ల సర్కిల్ లోని, కలసపాడు, పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, రాజకీయ నాయకులు ఎవరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు అని ఏదైనా సమస్యలు వుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని యస్ ఐ నాగ మురళి తెలిపారు. ఒక్కసారి వీటిలో ఇరుక్కుంటే భవిష్యత్ లో కోలుకోవడం కష్టమే అవుతుందని ఆయన హెచ్చరించారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లుకు ఓటమి తప్పదు

### .టిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.ఎం.సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : ఈనెల 13వ తేదీ జరిగిన ఎన్నికలలో మునుపెన్నడూ లేని విధంగా ప్రజల స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇది ఓర్వలేని వైసిపి, టిడిపి నాయకులు, పోలింగ్ ఏజెంట్లు, కార్యకర్తలపై దాడులు చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.ఎం సురేష్ నాయుడు కొర్రపాడు రోడ్డులోని అన్న క్యాంటీన్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. గతంలో టిడిపిని భూస్థాపితం చేస్తామన్న నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచముల్లు శివ ప్రసాద్ రెడ్డికి దారుణ ఓటమి తప్పదని, భారీ మెజారిటీతో ఇక్కడ టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులు రెడ్డి గెలవనున్నట్లు ఆయన జోస్యం చెప్పారు. వైసిపి పతనం మొదలైందని, బాబుపై రాచమల్లు చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఇకపై టిడిపి నాయకులను కాని కార్యకర్తలను గాని విమర్శిస్తే ఓర్పుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాగే నియోజకవర్గంలో రాచమల్లు శకం ముగిసిందని, భారీ ఓట్ల మెజారిటీతో వరద గెలవనున్నట్లు అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ, మే 13న జరిగిన ఎన్నికలు అధికార దర్పానికి నీతి నిజాయితీకి జరిగిన ఎన్నికలుగా ఆయన అభివర్ణిస్తూ, నిజాయితీ గల టిడిపి అభ్యర్థి వరదకు ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలుపు దిశగా పయనింప చేశారని ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు. దౌర్జన్యకాండ సృష్టించి ఈ ఎన్నికలలో వైసిపి గెలవాలని పన్నాగాలు పన్నినట్లు, వైసిపి నాయకులు ఓటమి చవిచూస్తున్నప్పటికీ ఇంకా దాడులు ఆగలేదని, ఇకనైనా వైసీపీ నాయకులు ఇలాంటి దుశ్చర్యలు ఆపకుంటే రానున్న రోజులలో ప్రతిచర్యలు దాడులు తప్పవని వి.ఎస్ ముక్తినార్ ఘాటుగా హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్ మునీర్, మాజీ కౌన్సిలర్ అంజి, మహిళా నాయకురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, మాజీ జెడ్పిటిసి వెల్లాల భాస్కర్, జనసేన నాయకులు జిలాన్, మాజీ కౌన్సిలర్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రపోయే ముందు లెమన్ వాటర్ తాగితే బరువు తగ్గుతారా..!



అధిక బరువు ఉన్నవారు.. బరువు తగ్గడానికి చాలా రకాలుగా ప్రయత్నిస్తుంటారు. బరువు తగ్గడానికి కొంతమంది ఆహారం మానేస్తారు. మరికొంత మంది ఫ్రూట్స్, పానీయాల్ని తీసుకుంటూ బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తారు. నిద్రపోయేముందు లెమన్ వాటర్ తాగితే సులువుగా బరువు తగ్గుతారు అని తాజాగా సోషల్‌మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతుంది.

ఒక గ్లాసు వేడి నీటిలో లెమన్ జ్యూస్, కొద్దిగా అల్లం రసం, రెండు మూడు లవంగాలు వేసుకుని నిద్రపోయే ముందు తాగితే బరువు తగ్గుతారు అని సోషల్‌మీడియాలో వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ నీటిని రోజూ తాగితే బరువు తగ్గుతారు అని కచ్చితంగా చెప్పలేమని వైద్యులు సూచిస్తున్నారు. నిమ్మరసం, అల్లం రసం, లవంగాలు వంటి పదార్థాలన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. వీటితో చేసిన నీటిని తీసుకుంటే అధిక బరువు కాకపోయినా.. తక్కువ బరువు తగ్గవచ్చు. ఈ నీరు అందరికి సరిపడుతుందని చెప్పలేమని వైద్యులు అంటున్నారు. ఈ నీటిని తీసుకుంటే కొందరికి వికారము, వాంతులు కూడా అవ్వొచ్చు. మీరు ఈ నీటిని ఒకసారి తాగిన తర్వాత ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటే.. ఈ నీటిని తీసుకోవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారు.



## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మేజర్ న్యూస్ చెన్నూరు:చెన్నూరు,వల్లూరు మండలాల్లోని 33కెవి లైన్లకు మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు,వల్లూరు మండలాల్లోని సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డిశు క్రవారం తెలిపారు.ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## తినే ముందు ద్రాక్షని ఎలా కడుగుతున్నారు?



ఇప్పుడు మార్కెట్‌లో ఎక్కడ చూసినా ద్రాక్షనే కనిపిస్తుంది. ఈ సీజన్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండే ద్రాక్షని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. కొంతమంది ద్రాక్షను చూడగానే.. వాటిని నీటితో శుభ్రం చేయకుండానే తినేస్తారు. ఇలా తినడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ద్రాక్షను మామూలు నీటితో కడిగిన తర్వాత తిన్నా ప్రమాదమేనని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. సాధారణ నీటితో వీటిని కడిగితే వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోదని వైద్యులు చెబుతున్నారు. వెనిగర్, బేకింగ్ సోడా కలిపిన నీటిలో పావు గంట సేపు ద్రాక్షని నానబెట్టాలి. ఆ తర్వాత మళ్లీ నాలుగైదుసార్లు నీటితో కడగాలి. ఆపై వీటిని టిష్యూ పేపర్స్‌పై కానీ లేదా.. మెత్తటి వస్త్రంపై వేసి బాగా ఆరనివ్వాలి. ఆపై మీరు వీటిని గాలి చొరబడే ప్రదేశంలోనైనా ఉంచుకోవచ్చు. లేదా మీ అవసరాలకు తగ్గట్టుగా ఎయిర్‌టైట్ కంటైనర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే కొద్దిరోజులు తాజాగా ఉంటాయి. వీటి రుచిలో కూడా ఎటువంటి తేడా ఉండదు. ఇలా శుభ్రం చేసిన ద్రాక్షను తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు

## పెరుగుతున్న సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పగడపు దీవులపై ప్రభావం



సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇవి ముఖ్యంగా బంగాళాఖాతం, అరేబియా సముద్రాల ఉష్ణోగ్రతలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఇండియా చుట్టూ ఉన్న పగడపు దీవులపై ప్రభావం పడనుంది. ఈ ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల రాబోయే రోజుల్లో పగడపు దీవులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంటుందని జాతీయ సముద్ర, వాతావరణ అడ్మినిస్ట్రేషన్ విశ్లేషించిన డేటా తెలియజేస్తోంది. పగడపు దీవుల వల్ల వేలాదిమంది మత్స్యకారులు జీవనాధారం పొందుతున్నారు. ఉష్ణోగ్రతల మార్పుల వల్ల వీటికి ప్రమాదం వాటిల్లితే.. మత్స్యకారుల జీవనాధారానికి ప్రమాదం పొంచి ఉందని ఈ విశ్లేషణ తెలిపింది. ముఖ్యంగా దక్షిణ బంగాళాఖాతం చుట్టూ ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదవుతుండడంతో దానిలోని పగడాలు బ్లీచింగ్ కూడా విస్తృతంగానే ఉంది. అలాగే గల్ఫ్ ఆఫ్ మన్నార్ అనేది భారతదేశంలోని ప్రధాన పగడపు దీవుల ప్రాంతాలలో ఒకటిగా ఉంది. దానిచుట్టూ 21 జనావాసాలు లేని దీవులు ఉన్నాయి. సుగంటి దేవదాసన్ సముద్ర పరిశోధనా సంస్థ ఇటీవల గల్ఫ్ ఆఫ్ మన్నార్ పగడపు దీవుల స్థితి, నిర్వహణలో దశాబ్దాల మార్పులపై ఒక నివేదికను అందించింది. మన్నార్‌లో 2005 నాటికి పగడపు దీవులు 37 శాతానికి చేరాయి. అంటే 63 శాతం పగడపు దీవులు తగ్గాయి. ఆ తర్వాత పది సంవత్సరాలు పగడపు దీవులలో కొంత మెరుగుదల ఉన్నప్పటికీ.. మళ్లీ 2016 నుంచి 2021 వరకు పగడపు దీవులు తగ్గిపోతున్నాయని ఈ సంస్థ నివేదిక తెలిపింది. ఇక మనన్నార్‌లో 2009లో 42.1 శాతం, 2016లో 22.7 శాతం, 2011లో 27.3 శాతం పగడపు దీవులు ఉన్నాయి. అక్టోబర్ 2023 నుండి సముద్రపు వేడిగాలుల వల్ల 75 శాతానికి పగడపు దీవులు దెబ్బతిన్నాయి. సముద్ర పర్యావరణ వ్యవస్థలు, జీవనోపాధులు, జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లనుందని హిందూస్తాన్ టైమ్స్ నివేదిక మే 7న తెలిపింది. ప్రపంచంలోనే అత్యంత వేడెక్కుతున్న బేసిన్‌గా హిందూ మహాసముద్రం బేసిన్ ఉందని ట్రోపికల్ వాతావారణ శాస్త్రం యొక్క కొత్త పరిశోధన అంచనా వేసింది. దీంతో భవిష్యత్తులో తీవ్రమైన వాతావరణ మార్పుల పెరుగుదలకు దారితీస్తుంది అని ఈ పరిశోధన పేర్కొంది.

ఒక దశాబ్దంపాటు ప్రతి సెకను, ప్రతిరోజూ, ఒక హిరోషిమా అణుబాంబు పేలుడుకు సమానమైన శక్తితో కూడిన వేడి పెరుగుదల ఉంటుంది. భవిష్యత్తులో సంవత్సరానికి అత్యంత వేడిగా ఉన్న రోజులు 20 రోజుల నుండి 220–250 రోజులకు పెరుగుతుంది. ఇది హిందూ మహాసముద్రాన్ని శాశ్వత హీట్‌వేవ్ స్థితికి నెట్టివేస్తుందని మా అధ్యయనం కనుగొందని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ వాతావరణ శాస్త్రవేత్త రాక్సీ మాథ్యూకోల్ తెలిపారు.

# మనస్సు దోచుకొంటున్న టెర్రకోట మట్టి బొమ్మలు

## - సృజనాత్మకతకు,ఆధునిక హంగులు
## - కుమ్మరుల ప్రతిభకు అద్దం పడుతున్న ప్రతిమలు



కురబలకోట,మేజర్‌న్యూస్ : తరాలుగా కొనసాగుతూ వస్తున్న కుల వృత్తికి సృజనాత్మకతతో, ఆధునిక హంగులను జోడించి కుమ్మరులు రాణిస్తున్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, తమ ప్రతిభ, నైపుణ్యంతో వినియోగదారుల మనస్సు దోచుకొంటున్నాయి టెర్రకోట మట్టి బొమ్మలు. ఒకప్పుడు కేవలం కుండల తయారీకే పరిమితమైన కుమ్మరులు, నేడు వారి వృత్తికి ఆధునిక హంగులను కలబోసి వారు తయారు చేసిన ఉత్పత్తులను దిశ దిశల మార్కెటింగ్ చేసి ప్రజాదరణను చూరగొంటున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే మార్కెటింగ్ అవకాశాలు సన్నగిల్లాయని, అంతే కాకుండా గతంలో మాదిరిగా వారి స్వయం ఉపాధికి వీలుగా ప్రభుత్వం మార్కెటింగ్ చేసు కోవడానికి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి,ప్రోత్సహించడం జరిగేది. అయితే నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు, పలమనేరు, పీలేరు నియోజకవర్గాల్లో ఇప్పటికే కుమ్మరులు సాంప్రదాయ కుండల తయారీకి స్వస్తి పలికి,సరికొత్త పద్ధతులను అవలంభిస్తూ,ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకొంటున్నారు.ఇందుకు బీజం పడిన కురబలకోట మండలం అంగళ్లులో నేడు కుమ్మరులు, టెర్రకోట బొమ్మల తయారీని కుటీర పరిశ్రమగా మలుచుకొని జీవనం సాగిస్తూ రాణిస్తున్నారు.అలాగే సమాజానికి స్ఫూర్తిని నింపి ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ ఎదందరికో టెర్రకోట బొమ్మల తయారీలో శిక్షణను అందిస్తూ, సొంతగా రాణించడానికి మార్గ దర్శకులుగా మారారు. జాతీయ రహదారుల వెంబడి వారి తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా స్థానికంగా అమ్మకాలను పెంచుకుంటూ మార్కెటింగులో పురోగతి చెందుతున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు,దేశం నలుమూలలకు టెర్రకోట బొమ్మల ఖ్యాతిని వ్యాప్తి చేశారు.వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా బొమ్మలు చేయడానికి వీలుగా వీరికి నైపుణ్య శిక్షణను అందించి, సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తే మరింతగా రాణిస్తారనడంలో అతిశయోక్తి లేదు. మార్కెటింగ్ సౌకర్యం విస్తరించుకోనేలా ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు.కాగా ఈ ప్రాంతంలో పర్యటించే ప్రముఖులు,రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిదులు,మట్టి బోమ్మల్లో జీవం ఉట్టి పడే విధంగా తయారు చేస్తున్న విధానాన్ని, కొలువుదీరిన టెర్రకోట బొమ్మలు నాణ్యతపై ప్రసంశలు గుప్పించిన దాఖలాలు కోకొల్లలుగా వున్నాయి.టెర్రకోటకు తిరిగి గత వైభవాన్ని తీసుకొచ్చి మరింత మందికి ఉపాధిని అందించే వృత్తిగా తీర్చి దిద్దడానికి వీలుగా,ముడిసరుకు పనిముట్లు,ప్రభుత్వం రాయితీతో అందింది టెక్నాలజీని వినియోగించు కొనేలా ప్రోత్సహిస్తే మరింతంగా రాణించడానికి, మరింత మందికి జీవనాధారం అవుతుంది.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

### ఎయిడ్స్ వ్యాధితో జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం

### జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టిబి అధికారి

రాయచోటి మేజర్‌న్యూస్ :ఎయిడ్స్ వ్యాధితో తమ జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ నెల 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించబడుతుందని జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈనెల 19న రాయచోటిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "ప్రేమ మరియు సంఘీభావం తో మనందరం గుర్తుంచుకుందాం, మనందరం నయం చేసుకుందాం" అనే థీమ్ తో ఈ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు.

## ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దశెట్టి పల్లె ఒకటవ సచివాలయం ప్రజలకు పాత సచివాలయం ఆవరణలో ఆరోగ్య సురక్ష శిబిరం డా. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డా హిమబిందు చిన్న పిల్లల వైద్యులు డా సుదేశ జనరల్ మెడిసిన్ రఘురామిరెడ్డి ఆప్తాల్ మిక్ ఆఫీసర్ 352 మందికి సేవలను అందించారు.. ప్రతి ఏటా మే పది హే డో వ తేదిని ప్రపంచ రక్తపోటు దినోత్సవం జరుపుకొంటాము. దీనినే అధిక రక్త పోటు అంటారు.ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు రక్త పోటు పై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం అని స్ట్రోక్ లు గుండె పోటు మూత్ర పిండాల వ్యాధులకు రక్త పోటు కారణం.ఆరోగ్య కరమైన జీవన శైలి వ్యాయామం భావో ద్రేకాలను అదుపులో ఉంచుకోవటం యోగ చేయటం నవ్వటం బి పి ని అదుపులో ఉంచుకో వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపెర్వైజర్ బి ఏ వర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి మునిరెడ్డి ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్ ఆరోగ్య మిత్ర సుబ్బలక్ష్మి సీ హె చ్ ఓ లు గౌతమీ అంజలి సంధ్య నాగలత గంగ తులసి నరసింహ హెల్త్ అసిస్టెంట్ లు శ్రీనివాస్ లక్ష్మి నారాయణ సుబ్బయ్య చంద్రశేఖర్ ఆరోగ్య కార్యకర్త సుజాత డీ ఏ లక్ష్మీదేవి ప్రసాద్ ప్రసన్న మహిళా పోలీస్ శిరీష ఆశా కార్యకర్తలు వర లక్ష్మి లక్ష్మి దేవి మేరీ రాధిక వెంకట సుబ్బమ్మ పద్మావతి సుజాత పుష్ప పాల్గొన్నారు.

## నేడు మదనపల్లెకు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రాక



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లెకు ఆర్ఎస్ఎస్ అధినేత(చీఫ్) శ్రీ మోహన్ భగవత్ శనివారం రానున్నారు. ఆర్ఎస్ఎస్ సంస్థచే దక్షిణాది రాష్ట్రాలలోని మదనపల్లె లో 21 రోజుల శిక్షణ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ శ్రీ మోహన్ భగవత్ హాజరు కానున్నారు. బిజెపికి వెన్నెముకగా భావించే ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగుతోంది. నాలుగో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఫలితాలు తెలియడానికి ఇంకొన్ని రోజులే గడువుంది. ఇంతలోనే బిజెపికి దిశా నిర్దేశం చేసే ఆర్ఎస్ఎస్.. రాయలసీమపై ఫోకస్ పెట్టింది. భారతీయ ఆధ్యాత్మిక, నైతిక సంప్రదాయాలను పరిరక్షించే దిశగా పనిచేసే ఆర్ఎస్ఎస్ 21 రోజులపాటు దక్షిణాది రాష్ట్రాల శిక్షణ శిబిరాన్ని నిర్వహించనుంది. అదికూడా మదనపల్లెలో శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ శిక్షణ శిబిరానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరు కానున్నారు. నాలుగ రోజుల పాటు ఆయన ఇదే శిక్షణ శిబిరంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధుల ద్వారా తెలిసింది. జెడ్ ప్లస్ కేటగిరి భద్రతలో ఉన్నమోహన్ భగవత్ రాక నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. మదనపల్లె పట్టణంతో పాటు శిక్షణ శిబిరం నిర్వహించే ఓ ప్రైవేటు పాఠశాలను కూడా తనిఖీ చేసినట్లు సమాచారం. ఈ పాఠశాల కేంద్రంగా నిర్వహించే శిబిరంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు మోహన్ భగవత్ శిక్షణ ఇవ్వనట్లు సమాచారం.

## రక్త పోటు పై జాగ్రత్త వహించాలి

### జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ఫరూక్



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన రక్తపోటు దినోత్సవంలో ముఖ్యఅతిథిగా తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వైద్యుల సలహాలు, సూచనలు, ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమ నిబంధనలలో భాగంగా రక్త పోటు పై జాగ్రత్త వహించి నివారణతో ఆరోగ్యం కాపాడుకోవాలని ఆకాంక్షించారు.మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రతి మనిషి దైనందిక జీవితంలో రక్తపోటు సహజమని హై బీపీని తక్కువ అంచనా వేయకూడదని నిర్లక్ష్యంగా ఉంటే ఒక్కోసారి ప్రాణానికే ప్రమాదమని హెచ్చరించారు. రక్తపోటు ఉన్న వ్యక్తికి తలనొప్పి, ఛాతి నొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగడం, వికారంగా ఉండి వాంతులు రావడం, కంటి దృష్టి మసకబారడం, ఆందోళన చెందడం, చెవుల్లో శబ్దాల వంటివి హై పవర్ టెన్షన్ కు సూచనలని తెలిపారు. ఈ రక్తపోటు నివారణకు ముందస్తుగా నిరంతర వ్యాయామం చేయడం తోపాటు ఆహారంలో ఉప్పు, కారం తగ్గించడం, మద్యపానం, ధూమపానం పూర్తిగా నిలిపితే హై బీపీ నియంత్రణలో ఈ ఉప చర్యలు సహకరిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నేటి నుండే ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు సంబంధిత వైద్యశాలలో వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకొని వారు ఇచ్చే సలహాలు సూచనల మేరకు నడుచుకొని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రబోధించారు. అనంతరం ఎన్ డి సి డాక్టర్ రిచర్డ్, డాక్టర్ విక్రాంత్ రెడ్డి, డాక్టర్ తేజస్వినిలు రక్తపోటుతో పాటు ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసి సిబ్బంది శారద, సుమతి, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, బాలాజీ, ఆసుపత్రి కమిటీ సభ్యులు మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, ఆర్‌బికే చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజున అల్లర్లకు పాడితే కఠిన చర్యలు

### బద్వేలు రూరల్ సీఐ విక్రమ సింహా



అట్లూరు మేజర్ న్యూస్: కడప జిల్లా ఎస్.పి ఉత్తర్వుల మేరకు బద్వేలు రూరల్ సి.ఐ అయిన విక్రంసింహ మరియు అట్లూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అయిన కే.సి రాజు శుక్రవారం అట్లూరు మండలంలోని నాయకులు మరియు కార్యకర్తలను పిలిపించి,రాష్టంలో జరుగుతున్నా అవంచానియ సంఘటనలు మరియి జూన్ 4 తేదిన జరిగే కౌంటింగ్ నేపథ్యంలో అట్లూరు పోలీస్ స్టేషన్ నందు అట్లూరు మండల నాయకులకు మరియు కార్యకర్తలను పిలిపించి ఎలాంటి గొడవలు కానీ ఒకరినొకరు రెచ్చగొట్టే మాటలు లాంటివి చేస్తే అటువంటి వారి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి మరియు పీ.డీ.యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుంది, కావున మండలం లోని నాయకులు మరియు కార్యకర్తలు శాంతి భద్రతలు విఘతం కలిగించకుండా ఉండాలని పోలీస్ వారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.